**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.10-05-2017.**

# హత్యకేసులో నిందితునికి జైలు మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2016వ సంవత్సరంలో **క్రైం.నెం.264/2016 సెక్షన్ 302 ఐ.పి.సి** కేసులో నిందితుడైన జగవరపు వెంకటేష్ (30 సం॥) కు ఈ రోజు అనగా ది.10.05.2017న 12వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి గారు నిందితునికి జీవితఖైదు శిక్ష మరియు 500 రూపాయల జరిమానా విధించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. ది.29.07.2016 తేది టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోపరిధిలోని శ్రీ కాళీకృష్ణ భగవాన్ ఆశ్రమంరోడ్డు, సి.ఎన్.జి బంక్ దగ్గర అల్లుడు అయినటువంటి ముద్దాయి తన భార్యను కాపురానికి పంపడంలేదు అని తన మామ అయిన కాసరెల్లి సుబ్బారావును నమ్మకంగా ఇంటి నుండి తన ఆటోలో బయటకు తీసుకుని వెళ్ళి మద్యం త్రాగించి ఆటోలో డ్రైవర్ సీటు వెనుక రాడ్డుకు నోక్కి హత్యచేసి అక్కడనుండి పారిపోయినాడు అంతట టూటౌన్ ఇనెస్పెక్టర్ శ్రీ ఎన్.ఎస్.వి.కె.దుర్గారావు కేసునమోదు చేసి దర్యాప్తు చేసినారు. ఈ కేసులో గడ్డం రాజేశ్వర రావు అదనపు పబ్లిక్ ప్రాసిక్యుటర్ ప్రాసిక్యుషన్ తరుపున, సి.యమ్.ఎస్ పోలీసువారి సహకారంతో, 13 మంది సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, 12వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కోర్టువారు ఈ రోజు అనగా ది.10.05.2017న నిందితునికి జీవితఖైదు శిక్ష మరియు 500 రూపాయల జరిమానా విధించడం జరిగింది.

---xx---